జాతీయ సైన్స్ డే


శ్రీనిధి గ్లోబల్ హైస్కూల్‌లో నమూనాలను తిలకిస్తున్న సీఐ సైదులు, ప్రిన్సిపాల్ శ్రీదేవి


అపురూపా కాలనీ సత్యవాణి విద్యానికేతన్‌లో విద్యార్థులు రూపొందించిన నమూనాలను తిలకిస్తున్న తల్లిదండ్రులు


వెంకటేశ్వరనగర్ బచ్‌పన్ స్కూల్‌లో సైన్స్ ఫెయిర్..


ఎంఎల్‌ఆర్ఐటీ కళాశాలలో విద్యార్థుల నమూనాలను తిలకిస్తున్న కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి

జాతీయ సైన్స్ డేను పురస్కరించుకుని మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సైన్స్ ఫెయిర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ నమూనాలు రూపొందించిన విద్యార్థులకు మెడల్స్, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును జాతీయ సైన్స్ డేగా జరుపుకుంటూ వస్తున్నామన్నారు. రామన్ ఎఫెక్ట్‌పై ఇంకా పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. అవి నూతన ఆవిష్కరణలకు దోహద పడుతున్నాయని పేర్కొన్నారు. సీవీ రామన్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు తమ సృజనాత్మకతకు పదును పెట్టి నూతన ఆవిష్కరణలు రూపొందించే దిశగా కృషి చేయాలని కోరారు. – కుత్బుల్లాపూర్


మాణిక్యనగర్‌లోని శ్రీనిధి గ్లోబెల్ ఒలింపియాడ్ స్కూల్‌లో..


అపురూపా కాలనీ టీవీఆర్ మోడల్ స్కూల్‌లో ఉత్తమ నమూనాలను రూపొందించిన విద్యార్థులకు మెడల్స్ ప్రదానం

క్లుప్తంగా

కరోనా లక్షణాలు ఉంటే కోవిడ్ పరీక్షలు చేయించుకోండి

కుత్బుల్లాపూర్: జంట సర్కిళ్ల పరిధిలోని కోవిడ్-19 నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం సూరారం కాలనీ యూపీహెచ్‌సీలో 25 మందికి పరీక్షలు చేశారు. అందరికీ నెగిటివ్ రిపోర్టులు వచ్చినట్లు వైద్యాధికారులు తెలిపారు. జ్వరం, దగ్గు, గొంతునొప్పిలతో పాటు ఒళ్లనొప్పులు ఉంటే వెంటనే కోవిడ్ పరీక్షలు చేయించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

అన్ని దానాల్లో అన్నదానం గొప్పది



కుత్బుల్లాపూర్: అన్ని దానాల్లో కన్నా అన్నదానం గొప్పదని.. ఎంతోమందికి కడుపారా అన్నం పెట్టే భాగ్యం కలిగినందుకు సంతోషంగా ఉందని పేట్‌బషీరాబాద్‌లోని శ్రీకట్ట మైసమ్మ ఆలయ కమిటీ ప్రతినిధి వివేక్‌రెడ్డి అన్నారు. జీడిమెట్ల డివిజన్ పరిధిలోని శ్రీకట్ట మైసమ్మ ఆలయం వద్ద ప్రతి మంగళవారం అన్నదానం చేస్తున్నామన్నారు. మంగళవారం 'సల్మాన్ బెల్మూర్'వాసి వెంకటేశ్వరరావు, శాలిని (అనుష) దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు. కట్టమైసమ్మ దర్శనం చేసుకున్న వారికి కోరిన కోర్కెలతో పాటు సంతాన ప్రాప్తి కలుగుతుందన్న నమ్మకంతో ఈ ఆలయానికి వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకు ఇక్కడ వస్తోంది.

నిత్యావసరాల అందజేత



కుత్బుల్లాపూర్: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జైళ్ల శాఖ విశ్రాంత ఉద్యోగుల సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం సుచిత్రలోని ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ సొసైటీలో అనాథలకు నిత్యవసరాలను అందజేశారు. రిటైర్డ్ జైళ్లశాఖ ఐజీ ఆకుల నర్సింహ ఆధ్వర్యంలో సెక్రటరీ ఫరూక్ ఆల్‌ఖానా, కోశాధికారి కేఆర్ నారాయణరెడ్డి 90 మంది అనాధలకు రూ.20వేల విలువ చేసే బియ్యం, వంట నూనె, కిరణా సరుకులను సొసైటీ నిర్వాహకుడు వెంకట్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధికారి వి.శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల పునరుద్ధరణకు కృషి చేయాలి

సుభాష్‌నగర్: పురాతన ఆలయాలను పునరుద్ధరణ చేసి నిత్యం ధూపదీప నైవేద్యాలు జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శఠగోపం రామానుజ జీయర్ స్వామిజీ కోరారు. మంగళవారం సూరారం కాలనీలోని శ్రీకళ్యాణసీతారామాంజనేయస్వామి ఆలయాన్ని ఆయన సందర్శించారు. భక్తులకు ఆశీర్వచనాలు అందజేసిన అనంతరం ఆలయంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, శివాలయాల పనులను జీయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆయన్ని ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో ఆలయ సలహాదారులు రఘు శర్మ, అర్చకులు సురేష్ కుమార్ కమిటీ సభ్యులు రవీందర్‌యాదవ్, మోహన రాజు, వెంకటేష్, కేశవరెడ్డి, నందగోపాల్, హరిప్రసాద్, సుభాష్‌రెడ్డి, నారాయణమూర్తి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సూరారంలోని శ్రీకల్యాణ సీతారామాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించిన శఠగోపం రామానుజ జీయర్ స్వామిజీ

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నాం


ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన శ్రీగాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు

ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని తెలంగాణ శాసనమండలి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. మంళవారం శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఎమ్మెల్సీని కలిసి స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేయగా ఆయన సానుకూలంగా స్పందించారు. అదే విధంగా వివిధ శుభకార్యాలకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రికలను అందజేశారు.

ఎమ్మెల్సీని కలిసిన శ్రీగాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం

- కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన శ్రీగాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ శంభీపూర్‌రాజును కలిసి వేద మంత్రోచ్ఛరనలతో ఆయనను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు గోగుల పాటి కృష్ణమోహన్, సలహాదారులు రమేష్ సర్వేపల్లి, పరశురామశర్మ, ఉపాధ్యక్షులు శ్రీరామ శర్మ, రాంబాబు, సంయుక్త కార్యదర్శులు హరిరాఘవేంద్ర శర్మ, సాయిరామ్, ప్రచార కార్యదర్శులు ప్రభాకర్ శర్మ, శశికుమార్ శర్మ, వెంకటరావు, కోశాధికారి సంజీవరావు, సభ్యులు దుర్గా నాగమోహన్, కోటేశ్వరశర్మ, శ్రీధరాచార్యులు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

దాండియా వేడుకలకు ఆహ్వానం..

- సుభాష్‌నగర్ డివిజన్‌లోని లిక్మిదాస్ మహరాజ్ మందిరం వద్ద హోలీ సందర్భంగా మార్చి 7వ తేదీన నిర్వహించే దాండియా వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ప్రభుత్వ విప్ శంభీపూర్ రాజును నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోలె శ్రీకాంత్, బీసీ సెల్ అధ్యక్షుడు అడప శేఖర్, నిర్వాహక కమిటీ సభ్యులు రామ్‌జీవన్, గజానంద్ తదితరులు ఉన్నారు.

డివిజన్‌లో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

సుభాష్‌నగర్ కార్పొరేటర్ హేమలతసురేష్‌రెడ్డి



కుత్బుల్లాపూర్: ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని... మురికివాడ ప్రాంతాలు అత్యధికంగా ఉన్న తన డివిజన్‌లో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశామని... విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని పాఠశాలల ఆధునీకరణ... ప్రజా అవసరాలకు అనుగుణంగా రోడ్ల ఆధునీకరణపై దృష్టి సారిస్తూ ముందుకు సాగుతూ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే సహకారంతో రానున్న రోజుల్లో పనులు పూర్తి చేస్తామని సుభాష్‌నగర్ కార్పొరేటర్ హేమలత సురేష్‌రెడ్డి అన్నారు. కార్పొరేటర్‌గా రెండేళ్లు పూర్తి చేసుకుని మూడేళ్లలో అడుగుపెడుతున్న నేపథ్యంలో ఆమె డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను 'సాక్షి'తో పంచుకున్నారు.

- సుభాష్‌నగర్ పైప్‌లైన్ రోడ్డు ప్రధానరోడ్డు కావడంతో వేలాది వాహనాలు ఇటు నర్సాపూర్ రాష్ట్ర రహదారి, అటు జాతీయ రహదారి 44 అనుసంధానంగా ఉండటంతో మంత్రి కేటీఆర్ చొరవతో స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణంతో పాటు రోడ్డు వెడల్పు పనులకు రూ.53 కోట్లతో ప్రణాళికలు రూపొందించి నిధులు మంజూరయ్యాయని తెలిపారు.
- క్రీడాకారులకు అవువుగా ఉన్న అపురూపకాలని ఖాళీ స్థలంలో రెండు కోట్ల నిధులతో ఇండోర్ స్టేడియాన్ని నిర్మించి అక్కడ వివిధ కాలనీలకు సంబంధించిన వారికి సౌకర్యంగా స్టేడియం తీర్చిదిద్దినట్లు, ఆరోగ్యానికి వ్యాయామం ఎంతో అవసరం అని దీన్ని దృష్టిలో పెట్టుకుని ఇండోర్ స్టేడియాన్ని పూర్తి చేశామన్నారు.
- మురికివాడ ప్రాంతాలు అత్యధికంగా ఉండడంతో స్థానికంగా వైద్య సేవల కోసం ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, మంత్రి సహకారంతో ఏకంగా మూడు బస్తీ దావాఖానాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజు అక్కడ ఎంతో మంది పేదలు ఓపీ సేవలు పొందుతున్నారని పేర్కొన్నారు.
- ఆయా కాలనీలు, బస్తీల్లోని కమ్యూనిటీహాళ్ల ఏర్పాటు కోసం విజ్ఞప్తులు రాగా శ్రీను బస్తీ, నరసింహబస్తీ, సూరారం కాలనీ ప్రాంతాల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పూర్తి చేశామన్నారు. అదేవిధంగా సూరారం ప్రభుత్వ పాఠశాలను విద్యార్థులకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించి సుమారు కోటి రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు.
- ఆయా కాలనీలో మొత్తం రూ.14 కోట్లతో భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కారం చూపామన్నారు. రానున్న రోజుల్లో అన్ని ప్రాంతాల్లో దశలవారీగా పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో 'క్యాపిటల్' విద్యార్థుల ప్రతిభ


విద్యార్థికి జ్ఞాపికను అందజేస్తున్న క్యాపిటల్ డిగ్రీ కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ హేమలత

రంగారెడ్డినగర్: ఉస్మానియా యూనివర్సిటీ మంగళవారం విడుదల చేసిన డిగ్రీ మూడో, ఐదో సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో షాపూర్‌నగర్‌కు చెందిన క్యాపిటల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. యూనివర్సిటీ స్థాయిలో అత్యధికంగా 10/10 గ్రేడ్ పాయింట్లు సాధించడంతో పాటు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో డైరెక్టర్, ప్రిన్సిపాల్ టి.హేమలత మాట్లాడారు. అధ్యాపక బృందం ఉత్తమ విద్యాబోధన, తమ విద్యార్థుల కృషి ఫలితంగానే అత్యుత్తమ ఫలితాలు సాధ్యమైందన్నారు. అనంతరం బీకాం నుంచి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు సాయికుమార్, మానస భాటీ, రితిక, బీఎస్సీ విద్యార్థులు పూజిత, నందన, అయేషా, సంధ్యాకుమారి, సయ్యద్ అస్లామ్‌లను మెమెంటోలు అందజేసి అభినందించారు. అదే విధంగా ప్రాంగణ నియామకాలు సాధించిన విద్యార్థులకు జాయినింగ్ లెటర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి


సూరారం బస్టాండ్ వద్ద ధ్వంసమైన విగ్రహాల వద్ద నిరసన తెలుపుతున్న డిజేబుల్ సభ్యులు

సుభాష్‌నగర్: సూరారం కాలనీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్, మహాత్మ గాంధీ విగ్రహాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంపై మంగళవారం వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రెసిడెంట్ అంజయ్య మాట్లాడుతూ... విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. సంఘంలో విద్వేషాలు సృష్టించే అరాచక శక్తులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు యాదయ్య యాదవ్, సత్యం, నరేందర్‌రెడ్డి, సైమన్, సలీం, ఆంజనేయులు, వెంకటరామయ్య, శంకర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

వీధి కుక్కల బెడదను నివారించేందుకు కృషి


డీపోచంపల్లిలోని ఎంపీయూపీ స్కూల్‌లో వీధి కుక్కలపై అవగాహన కల్పిస్తూ..

దుండిగల్: వీధి కుక్కల నివారణ చర్యల్లో భాగంగా బ్లూక్రాస్ సొసైటీలో ఒప్పందం కుదుర్చుకున్నామని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం డీపోచంపల్లిలోని ఎంపీయూపీ స్కూల్‌లో వీధి కుక్కల కాటుకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... చిన్నారులను తల్లిదండ్రులు ఒంటరిగా స్కూళ్లకు పంపవద్దన్నారు. వీధి కుక్కలు దాడి చేసే ప్రమాదం పొంచి ఉందన్నారు. వీధి కుక్కల బెడదను నివారించేందుకు బ్లూక్రాస్ సొసైటీ సహకారంతో వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు చేయించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. వాటికి రేబిస్ టీకా వేశారన్నారు. వేసవిలో వీధి కుక్కలు వేడిమిని తట్టుకోలేక వింతగా ప్రవర్తిస్తాయని, వాటికి నీళ్లు, ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొంగునురి రమామాధవరెడ్డి, కోలా సాయిబాబాయాదవ్ గారు, పాఠశాల హెచ్‌ఎం రాజారత్నం, శానిటరీ సూపర్ వైజర్ కరుణాకర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్


బీజేపీ స్ట్రీట్ కార్నర్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్‌లో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. ప్రజా గోస – బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి జీడిమెట్ల డివిజన్ అంగడిపేట్‌లో శక్తికేంద్రం ఇన్‌చార్జ్ మూగ జయశ్రీ ఆధ్వర్యంలో జరిగిన స్ట్రీట్ కార్నర్ సమావేశానికి శ్రీశైలంగౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీజేపీ చేపట్టిన స్ట్రీట్ కార్నర్ సమావేశాలకు జనం నుంచి వస్తున్న స్పందన చూసిన ఎమ్మెల్యే వివేకానంద్‌కు భయం పట్టుకుందన్నారు. అందుకే ఎన్నడూ సమస్యలపై తిరగని ఆయన ప్రగతి యాత్ర చేపట్టాడని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నిరంకుశ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందన్నారు. ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు వినయ్, కృష్ణ ప్రసాద్, డివిజన్ అధ్యక్షుడు పులి బలరామ్, నాయకులు బాలప్ప, మల్లేష్‌గౌడ్, సందీప్, పులి సందీప్, కిరణ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మెదక్, నర్సాపూర్ అసెంబ్లీల ఇన్‌చార్జ్‌గా నర్సారెడ్డి భూపతిరెడ్డి


గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి

దుండిగల్: టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డికి మెదక్, నర్సాపూర్ అసెంబ్లీ నియోకవర్గాల ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏఐసీసీ కార్యదర్శి బోసురాజు అధ్యక్షతన ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సందేశాన్ని ప్రతి ఇంటికి అందేలా హాత్ సే హాత్ జోడో యాత్రను కొనసాగించాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని వివిధ అసెంబ్లీ నియోజవర్గాలకు ఇన్‌చార్జ్‌లను నియమించారు. ఈ సందర్భంగా మెదక్, నర్సాపూర్ అసెంబ్లీల ఇన్‌చార్జ్‌గా నియమితులైన నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గాల నాయకులను సమన్వయం చేసుకుంటూ హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ యాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చి అధికారంలోకి తీసుకువచ్చేలా ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు.

10.6 కిలోల కణితి తొలగింపు

శస్త్రచికిత్సను విజయవంతం చేసిన మల్లారెడ్డి ఆస్పత్రి వైద్యులు


వృద్ధురాలు మల్లమ్మ కడుపులోంచి తీసిన కణితిని చూపుతున్న మల్లారెడ్డి ఆస్పత్రి వైద్యులు

సుభాష్‌నగర్: సూరారం మల్లారెడ్డి ఆస్పత్రి వైద్యులు ఓ వృద్ధురాలి ఉదరం నుంచి భారీ కణితిని తొలగించి శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. మేడ్చల్‌కు చెందిన మల్లమ్మ(62)కు కడుపునొప్పి రావడంతో ఈనెల 21న సూరారంలోని మల్లారెడ్డి ఆస్పత్రిలో చేరింది. జనరల్ సర్జన్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మల్లమ్మకు స్కానింగ్ చేయగా కడుపులో కణితి ఉన్నట్లు గుర్తించారు. దీంతో మంగళవారం ఆమెకు శస్త్ర చికిత్స నిర్వహించి కడుపులోంచి 10.6 కిలోల కణితిని తొలగించారు. ప్రస్తుతం వృద్ధురాలి ఆరోగ్యం నిలకడగా ఉందని త్వరలోనే డిశ్చార్జ్ చేస్తామని ఆస్పత్రి వైద్యులు తెలిపారు.

చికిత్స పొందుతున్న మహిళ మృతి

దుండిగల్: ప్రమాదవశాత్తు జారి పడి ఓ మహిళ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూరారంలోని కట్టమైసమ్మ ఎదురుగా ఉండే క్రాంతి లేఅవుట్‌లోని ఓ భవనంలో వెంకట్రాములు అనే వ్యక్తి వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. కాగా మంగళవారం ఉదయం 5గంటల సమయంలో అతని భార్య అంజవ్వ భవనం 5వ ఫ్లోర్‌లో నీళ్లు కొడుతుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడింది. తీవ్ర గాయాలైన ఆమెను సూరారంలోని మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఆమె చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజల్లో తిరుగుతూ పార్టీ అభివృద్ధికి పాటు పడాలి

జీడిమెట్ల: కుత్బుల్లాపూర్‌లో టీడీపీ కార్యకర్తలు కష్టపడి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని సుభాష్‌నగర్ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్ మద్దూరి సాయితులసి అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని ఆమె మంగళవారం సుభాష్‌నగర్ డివిజన్‌లో నిర్వహించారు. విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గతంలో తెలుగుదేశం హయాంలో ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి ఇప్పటికీ కనిపిస్తుందన్నారు. టీడీపీ కార్యకర్తలు ప్రజల్లో తిరుగుతూ పార్టీ అభివృద్ధికి పాటు పడాలని ఆమె కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎం.భాస్కర్ ముదిరాజ్, వీరబాబు, అజయ్, మణి, అమ్ములు, నాగభూషణం, రవి వరలక్ష్మి పాల్గొన్నారు.

తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం


సూరారం గ్రామంలో కరపత్రాలు అందజేస్తున్న టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంతరెడ్డి

కుత్బుల్లాపూర్: ప్రజా సంక్షేమమే పరమావధిగా పని చేసే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంతరెడ్డి అన్నారు. మంగళవారం సూరారం డివిజన్ పరిధిలోని వేమారెడ్డినగర్, సోనియాగాంధీనగర్, లక్ష్మీనగర్, సూరారం గ్రామం ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ జెండాలను ఎగురవేసిన హన్మంతరెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్‌కుమార్, అవిజె జేమ్స్, సిద్దనోళ్ల సంజీవరెడ్డి, పండరీరావు, మారి సంతోష్‌ముదిరాజ్, శ్రీశైలంయాదవ్, సంపంగి వెంకటేష్, వెంకట్‌రెడ్డి, రాజిరెడ్డి, నవీన్, అబ్బాస్, సలీం, సోహైల్, రజాక్ , సురేందర్‌రెడ్డి, సురేష్, మల్లేష్, యాదమ్మ, గౌసియా బేగం, హసీనా, అన్నపూర్ణ, వరలక్ష్మి, మణెమ్మ, సువర్ణ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తా


భరతసింహారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న రాఘవేంద్రకాలనీ ఫేజ్-2 వాసులు

కుత్బుల్లాపూర్: ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి అన్నారు. మంగళవారం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ ఫేజ్-2లో స్థానిక సమస్యలపై ఆయన పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీవాసులు రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాల తదితర సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. వాటిని పరిష్కరించాలని కోరగా భరతసింహారెడ్డి సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. బీజేపీ నాయకులు నాగేష్, ఆంజనేయులు, నవీన్, సునీల్, శ్రీకాంత్, సందీప్‌గౌడ్ తదితరులు ఉన్నారు.